COPYRIGHT STATEMENT

ప్రజాశక్తి

Vol. 2, no. 106

(Apr. 21, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 106

(Apr. 21, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 21—4—47 సోమవారం [సంచిక 108

బెజవాడకు దక్షిణాఫ్రికా నాయకుల ఆగమనం

అఖిలాసియా మహాసభకు ప్రతినిధులుగా వచ్చిన దక్షిణాఫ్రికా భారతీయనాయకులు డాక్టరు దాదు, నాయకర్ గార్లు శుక్రవారం మద్రాసులో బయలుదేరి బెజవాడ శనివారం ఉదయం చేరుకుంటారు. ఆనాటి సాయంత్రమే తిరిగి మద్రాసు వెళ్ళుతారు. వారిని సన్మానించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

త్వరలో సరిహద్దులో రాజకీయ ఖైదీల విడుదల

పెషావర్, ఏప్రిల్ 19

గాంధీ - జిన్నా గారల విజ్ఞప్తి ననుసరించి మత సామరస్యంకోసం త్వరలో రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని సరిహద్దురాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

తమ అభిప్రాయాలు వెల్లడిచేసుకున్నా, సమ్మెలు ఊరేగింపులు అల్లరి రేపుతున్నవి. కాబట్టి మానాలని ప్రభుత్వ ప్రకటించింది.

బ్రిటిష్ రాజకీయశాఖ, దేశం ముక్కలుచేయ జూస్తోంది

నరేంద్రమండలిలో చేసుకున్న రాజీ సరికాదంటూనే ఆమోదం

అఖిల భారత సంస్థాన మహాసభ తీర్మానాలు

గ్వాలియర్, ఏప్రిల్ 19

అఖిలభారత సంస్థాన ప్రజామహాసభ మూడు గంటల చర్చ తర్వాత, రాజ్యాంగ నిర్మాణసభకు సంస్థాన ప్రతినిధులను ఎన్నుకొనే విషయమై రాయబారకమిటీలు చేసుకున్న రాజీని ఆమోదించింది. ఆ రాజీ ప్రకారం సగంమంది ప్రతినిధులను సంస్థానాలలో ఇప్పుడు సంకుచిత శాసనసభలే ఎన్నుకుంటాయి. మిగతసగంమందిని నిరంకుశ సంస్థానాధిపతులు నామినేట్ చేస్తారు.

ఈరాజీ సంస్థానప్రజల ప్రధానహక్కును గంగలో కలిపింది. చాలమంది ప్రతినిధులు ఈ రాజీని తీవ్రంగా ఖండించారు. కాని చివరకు అధికసంఖ్యాకులు అంగీకరించారు.

తీర్మానసారం

ఈరాజీని అంగీకరిస్తూ సంస్థానమహాసభ విషయనిర్ణయసంఘం తయారుచేసిన తీర్మానమిలా ఉంది :

"బ్రిటిష్ ప్రభుత్వం 1948 జూన్ అంతమవుతుందని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనకు స్వాగతమిస్తున్నాము. కాని, బ్రిటిష్ ప్రభుత్వం సంస్థాన ప్రజలను ఏమాత్రం గమనించకుండా కేవలం వస్తువుల్లాగా చూస్తున్నారు. సంస్థాన ప్రజలు అంగీకరిస్తేతప్ప, సంస్థానాల సమస్యలను నేనిపి పరిష్కరించ వీల్లేదు. అలా ప్రజలకు తెలియకుండా చేసిననిర్ణయాలనుమేమంగీకరించమని స్పష్టపరుస్తున్నాము.

"అందుకనే ఇంతవరకు మాకు తెలియకుండా నరేంద్రమండలి రాయబార కమిటీతో చేసుకున్న నిర్ణయాలకు మాకు సంబంధం లేదు. అయినప్పటికి సంఘటనలు త్వర త్వరగా నడుస్తున్నందువల్ల, అవసరమైన చోట్ల ప్రజల క్షేమాల నమసరించి సంస్థానాలకు, ఇండియన్ యూనియన్‌కు రాజ్యాంగ చట్టాలను తయారుచేయడంలో సహకారం చేస్తాము.

"చెరిసగం" రాజీ బాగలేకున్నా అంగీకారం

"రాజ్యాంగసభ - నరేంద్రమండలి రాయబార కమిటీలు చేసుకున్న రాజీ పూర్తిగా అసంతృప్తికరంగా ఉన్నది. సంస్థానప్రజలు ఎన్నోమార్లు పునరుద్ఘాటించిన వాంఛలకది అనుగుణంగా లేదు. అయినప్పటికి ఇండియా యూనియన్ చట్టాన్ని రాజ్యాంగసభ ఆశయప్రకారం నిర్మించేందుకు తోడ్పడాలన్న ఉద్దేశంమాకుంది. కాబట్టి రాజ్యాంగసభకు ప్రతినిధుల ఎన్నికలో సహకారం చేయవలసిందని ప్రజామండలులకు సలహా ఇస్తున్నాము.

"చాలమంది సంస్థానాధిపతులు, బ్రిటిష్ రాజ్యాంగశాఖ సంస్థానాలను రాజ్యాంగసభలో సహకరించకుండ ఆటంకపరుస్తున్నారు. ఇలా ఆటంకపరచడం భారతదేశ మొత్తంమీద, ప్రత్యేకించి సంస్థానాలకు కూడ నష్టకరం. కాబట్టి దీనిని ఖండించడం, ఎదిరించడం అవసరం. రాజ్యాంగసభలో సహకరించేందుకు సంస్థానాలు సిద్ధంగా వున్నవని ప్రకటించడం అవసరం. ఇంతవరకు సహకరిస్తామన్న సంస్థానాలనుఅభినందిస్తున్నాం. అలాగే మిగతావారుకూడా చెయ్యాలి. ఇలా నిరాకరిస్తే వారు స్వతంత్ర విరోధులుగా వారిని ప్రజలు చూస్తారు."

ఈ తీర్మానాన్ని విషయనిర్ణయ సభలో పండిత నెహ్రూ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి చాల సవరణలు వచ్చాయి.

ప్రజలే ప్రతినిధులు పంపాలని సవరణ

కాశ్మీర ప్రతినిధి గులాం మహమ్మద్ సాహెబ్ సంస్థాన ప్రజలే రాజ్యాంగసభకు తమ ప్రతినిధులను పంపాలి" అని సవరణ తెచ్చారు.

ఈ సవరణపై పండితనెహ్రూ ఇలా అన్నారు : "అలా ప్రతినిధులు రాజ్యాంగసభలో పాల్గొనేందుకు బ్రిటిష్ ప్రణాళికలో అస్కారంలేదు. రెండుమూడు నెలలతర్వాత ఎవరెవరు రాజ్యాంగసభలోకి వస్తారో తేలిపోతుంది. అప్పుడు కావలిస్తే ఈ సవరణలో చెప్పిన పద్ధతిని రాజ్యాంగసభ ఆలోచించవచ్చును." తర్వాతసవరణ ఉపసంహరించుకోబడింది.

రాజ్యాంగసభలో చేరని సంస్థానాలను శత్రు రాజ్యాలుగా చూస్తామనే మాటను తొలగించి ప్రతికూల రాజ్యాలుగా చూస్తామని ఒక సవరణ వచ్చింది. కాని అలాంటి వారిని శత్రువులేనని నెహ్రూచెప్పగా సవరణ ఉపసంహరించుకోబడింది.

శాసనసభలు లేనిచోట ప్రజామండలే ప్రతినిధులను ఎన్నుకోవాలి

శాసనసభలు లేని సంస్థానాలలో ప్రజామండలే ప్రతినిధులను ఎన్నుకోవాలని ఒక

(మిగతా 4 వ పేజీలో)

విభజన తప్పదా?

కాంగ్రెస్ వర్కింగు కమిటీ చర్చించనున్నది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

గాంధీజీ తిరిగి ఈ నెలాఖరున ఢిల్లీకి వస్తారని తెలుస్తున్నది. అప్పుడు వైస్రాయితో తిరిగి చర్చలు సాగిస్తారు. మే 1 వ తేదీన జరిగే కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశంలో పాల్గొంటారు.

ఈలోగా వైస్రాయి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలను ముగిస్తారట. గాంధీజీ వచ్చేప్పటికి తాను అవలంబించదలచిన్న నూతన కార్యక్రమాన్ని రాజకీయ నాయకులకు తెలియ బరుస్తారట.

వైస్రాయి భావి కార్యక్రమాన్నిగూర్చి చాలా ఊహలున్నవని అ. ప్రె. విలేఖరి ఇలా తెలియజేస్తున్నాడు : లీగునురాజ్యాంగ నిర్మాణసభలోకి తేవడానికే వైస్రాయిప్రయత్నిస్తాడు. కాబట్టి గ్రూపులు తప్పనిసరిగా ఉండాలని బ్రిటిష్‌ప్రభుత్వం డిసెంబర్ 6 వ తేదీ చేసిన ప్రకటనను బేషరతుగా కాంగ్రెస్ ఒప్పుకుంటూఒకప్రకటనచేయమని వైస్రాయి అడుగుతాడట.

కాని కాంగ్రెస్‌నాయకులిందుకు ఒప్పుకోరని తెలుస్తున్నది. ఇంతకూ రాజ్యాంగసభను రద్దుచేయాలని లీగు కోరుతున్నంతవరకు ఇలాంటి ఎన్ని వివరాలు, వాగ్దానాలు తాము చేసినా ప్రయోజనంలేదని కాంగ్రెస్ నాయకులంటున్నారు.

ఇక రాయబారాల దశ దాటిపోయిందని దేశ విభజనే నేటి సమస్య అని అనుకుంటున్నట్లు కూడ అ. ప్రె. విలేఖరి తెలుపుతున్నాడు. ఇందుకు సరిహద్దులు మొదలైన సమస్యలను తేల్చడం కొన్ని నెలలు పడుతుందని అనుకుంటున్నాడు.

ఈ విభజన విషయమై కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ వచ్చే సమావేశంలో ఒక తీర్మానం చేస్తుందని తెలుస్తున్నది.

సర్దార్‌పటేల్ బొంబాయినుండి వచ్చారు. డాక్టర్ ప్రసాద్‌తో గతరాత్రి దీర్ఘంగా సంభాషణలు సాగించారు.

బెంగాలు కాంగ్రెసు హిందూమహాసభ నాయకులు వైస్రాయిని ఇంతలోనే చూచి బెంగాలును విభజించాలని కోరుతారు.

ముస్లింలీగు దృక్పథమేమీ మారలేదు. కాంగ్రెసు తొలుత పాకిస్తాన్‌కు ఒప్పుకుంటే వివరాలన్నీ తర్వాత సంప్రదించుకునేందుకు తమకేమీ అభ్యంతరంలేదని వారంటున్నారు.

ప్రజా ప్రభుత్వ కాలంలో

ఈ అకృత్యాలు సహింపరానివి

జమీందారు దౌర్జన్యాలే అశాంతికి కారణం

గాజుల్లంక కాల్పులపై కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 18

కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాములరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి గారిలా ప్రకటిస్తున్నారు :

చల్లపల్లి జమీందారుగారు యెస్టేటులోగల కొన్ని గ్రామములలో గ్రామ సాముదాయక భూములను అమ్మటచేతను, రైతుల శ్రేయస్సు అభిలషించి మన రాష్ట్రప్రభుత్వం వారు గత సంవత్సరం ప్రకటించిన కౌలుదారుల రక్షణచట్టము అసలు కౌలుదారుల కుపయోగించకుండా వారలను బలవంతముగా భూములనుండి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించుటచేతను చల్లపల్లి యెస్టేటులో యిన్ని అల్లరులు, యింత అశాంతి, గాజుల్లంక కాల్పులవంటి అమానుషకృత్యాలు సంభవించుటకు కారణమైనది.

"ఎస్టేటువారి కుటిలరాజనీతివలన ప్రభుత్వోద్యోగుల ముందు ప్రజాసంస్థల విమర్శనలు, విజ్ఞప్తులు అరణ్యరోదనములై పేద రైతుల హక్కులకు తీరని అపకారము కలిగి వారికి రక్షణ శూన్యమైనందులకు విచారకరము.

"అధికారోత్పత్తికి, ప్రభుత్వము, ప్రజలు తోడ్పడవలసిన యీ విషాదదినములలో పుష్కలముగా పండుచుండెడి కృష్ణలంకల భూములు కొన్నివేల ఎకరములు ప్రస్తుతము యేపైరూలేక బీడులుగాజేసి కాటకపరిస్థితులకు కల్గించుటకు కారకులెవరో విచారింపబడవలయును. యిందులో ప్రభుత్వోద్యోగులు యే మాత్రము హెచ్చరికగా వ్యవహరించినను లంకలభూముల దుస్థితి యీ విధముగా పరిణమించుటకు అవకాశము లేదని నా విశ్వాసము.

"పై విధముగా మానవకృషికిభంగపాటు ఆటంకములు కలిగినా ప్రకృతి యొసంగిన రెల్లుగడ్డిపైన తమ మామూలు పద్ధతి అమ్ముకొని జీవించుకొనుటకు గాజుల్లంక రైతులు కొందరు ప్రయత్నించారు. దాని పరిణామము పోలీసు తుపాకీల గుండ్లదెబ్బతోపాటు నల్గురు రైతుల విండుప్రాణములు బలికాబడుట. మరినలుగురుతీవ్రమైన గాయములు పొందుట సంభవమైనది. వారు కాల్చిన గుండ్లన్నీ నిరుపయోగము కాకుండ మరికొంతమంది భూమిపాలై యుండేవారు అది రాత్రి అగుటచేతను, గ్రామస్థులు రెల్లు దుబ్బులమాటున దాగియుండుటచేత యిదారుణహత్యాకాండ యింతటితో ఆగిపోయినది.

"యెస్టేటువారి వాదన ప్రకారము అమ్మబడిన రెల్లుగడ్డి గాజుల్లంక రైతులది కాకపోయినను తుపాకీ కాల్పులవంటి అమానుష కృత్యము జరుపుటకు అవసరము వారి విధముగను కనుపడుటలేదు.

రైతులకు నష్టపరిహార మివ్వాలి

"ప్రజాప్రభుత్వ కాలములో ఇట్టి అకృత్యములు జరుగుట సహింపరానిదై యున్నది. పోలీసువారు తుపాకులను పేల్చి అక్రమమునకు పాల్పడకుండా దోషులను శిక్షించుట పత్రికమైన పద్ధతులెన్నోకలవనుట నిర్వి

(మిగతా 4 వ పేజీలో)

ఖైదీ షేక్ అబ్దుల్లాను తలచుకొని సిగ్గుతో తలవంచుకుంటున్నాను

పండిత నెహ్రూ ప్రసంగం

గ్వాలియర్, ఏప్రిల్ 19

పండిత నెహ్రూ అఖిలభారత సంస్థాన మహాసభలో ఇలా ఉపన్యసించారు. (ఈ ఉపన్యాసంలోని కొన్ని భాగాలను నిన్న ప్రకటించాము. మిగత భాగాలను ఇక్కడ ఇస్తున్నాము.)

"షేక్ అబ్దుల్లాను ఈ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకున్నాము. కాని ఆయన ఖైదులో ఉన్నందువల్ల అధ్యక్షత వహించలేకపోయాడు. ఆయన బందిఖానాలో ఉన్నాడని తలచినప్పుడు సిగ్గుతో తలవంచుకుంటున్నాను. నేనుచెప్పగలిగిందల్లా ఇంతే : కాశ్మీరం నా హృదయంలో ఒక జ్వాలగా వెలుగుతున్నది, దాని ఫలితం ఏరోజో జయప్రదమవుతుంది.

"ఈ విషమ సమయంలో మనం అభేద్య పూరితులం కారాదు. అందువల్ల మన ఆశయానికి నష్టం ఏర్పడుతుంది. ఇవన్నిటిని యావద్భారత దృష్టిలో చూడాలిగాని ప్రత్యేకించి చూడరాదు."

తర్వాత నెహ్రూ మతకలహాలు, రక్తపాతం ఆపివేయాలని వాటివల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. "అవెలా సాగుతున్నా మనం ముందుకు పోవాలి. అవి మనకు ఆటంకమైనా అవి మనల ముందుకు పోకుండా చేయలేవు. ఈ తగాదాలే లేకపోతే మన దృష్టినంతా దరిద్ర నిర్మూలనకు ఉపయోగించేవారం."

భోపాలునవాబు ప్రకటన కాగితంమీదే నిలిచిపోయింది

సంస్థానాలగూర్చి చెబుతూ భోపాలు నవాబు సంస్థానంలో సంస్కరణల ప్రవేశపెట్టాలని చేసిన ప్రకటన కేవలం కాగితం మీదనే నిలిచిపోయిందన్నారు.

"ఇప్పుడు రాజ్యాంగసభ చట్ట నిర్మాణం చేస్తోంది. బ్రిటిష్‌ప్రణాళికను అంగీకరించడం సరైనదే. సంస్థాన లీగు ప్రతినిధి లింకా అందులో ప్రవేశించలేదు" అన్నారు.

నరేంద్రమండలితో చేసుకున్న రాజీ సమర్థన

"తప్పో ఒప్పో నరేంద్రమండలి రాయబార కమిటీతో సంస్థాన ప్రతినిధుల ఎన్నిక విషయమై రాజీ చేసుకున్నాము. ఇప్పుడున్న పథ బ్రిటిష్ ప్రణాళికలోనిదే. కాబట్టి ఆ పరిమితిలోనే నడవాలి. మనం స్వతంత్రంగా ఒక ప్రణాళిక చేసుకోవాలనే నా వాంఛకూడ. కాని మన వాంఛకాదు ప్రధానం ఏది సాధ్యమనేది మీరు చూడాలి. బ్రిటిష్ నిర్మితమైన రాజ్యాంగసభకు ప్రజామండలులనే ప్రతినిధులను పంపమని కోరడం సాధ్యంకాదు. రాజులద్వారానే ప్రతినిధులు రావాలని బ్రిటిష్ ప్రణాళిక నియమం పెట్టింది. ఆ పరిమితికి లోబడక తప్పదు.

"అయినా మేము చేసుకున్న రాజీని సంస్థానప్రజలు అంగీకరించాలని మేము స్పష్టపరిచాము. నిజమే మేముకొన్నిటికి అంగీకరించాము అవి మాకిష్టంలేదు. కాని ఎలాగో సంస్థానాలు రాజ్యాంగసభలో పాల్గొనాలనే అలా చేశాము.

"సంస్థాన ప్రతినిధుల ఎన్నికలవిషయమై మాకు సంతృప్తిలేదు. కొన్ని ఒప్పుకోక తప్పనిసరి అయింది. సంస్థానాలు చేరితే చట్టనిర్మాణం సులువవుతుంది. ఈ రాజీ మీరు అంగీకరించాలని కోరుతున్నాను.

రాజ్యాంగసభలో చేరని సంస్థానాలు, శత్రువులు

"అందరు రాజులూ ఒక రకంకాదు కొందరు స్వేచ్ఛతో రాజ్యాంగ సభలో చేరారు. వారిని అభినందించాలి మిగతవారు ఏవేవో సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు ఈ బేరాలు సరికావు. ఇలా రాజ్యాంగసభలో చేరని సంస్థానాలను శత్రురాజ్యాలుగా చూస్తాము. అందువల్ల కలిగేఫలితం వారనుభవిస్తారు. ఎంతభాగం సాధ్యమయితే అంతవరకు భారతదేశాన్ని స్వతంత్రం చేయడమే మా ఉద్దేశం. తర్వాత మిగతభాగం స్వతంత్రం సంగతి చూచుకోవచ్చును.

"సంస్థానాలలో రాజ్యాంగనిర్మాణసభలు ఏర్పడాలని ప్రజామండలులు కోరాలి.

బ్రిటిష్ రాజ్యాంగశాఖ కుట్రలు

"రాజకీయశాఖ కొన్ని సంస్థానాలను తప్పుదారిలో పెట్టగలిగింది. ఈ రాజ్యాంగశాఖ సంగతి మాకేమీ తెలియదని శాఖాధికారి ప్రభుత్వ సభ్యులిచ్చగా స్పష్టపరుస్తున్నారు. ఆ ఉద్యోగులు రహస్యంగా ఏదో చేస్తున్నారు. అదంతా అయోమయంగా ఉంది. వారి కార్యక్రమంచూస్తే ఈ దేశాన్ని ఒకటి రెండు గాక, వందలకొలది ముక్కలుగా చేయాలనుకున్నట్లు కనబడుతుంది.

"నవనగర్ జాం సాహెబ్ లండన్‌కువెళ్ళి ఏమోచేయాలనుకున్నారు. కాని భారతదేశ భవిష్యత్తు లండన్‌లో తయారవుతుందనుకోవడం పొరపాటు."

Microfilmed from photocopy

ప్రజాశక్తి
1947 ఏప్రిల్ 21 : సోమవారం

ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో అంతర్యుద్ధం

మంత్రివర్గ నిర్మాణంతో ఆంధ్రకాంగ్రెసు నాయకులలో కలతలు బయలుదేరాయి. లోలోపలి ముఠాలూ నానాటి తీవ్రమయ్యాయి. ప్రకాశం మంత్రివర్గం పతనమవడంతో యీ కలతలు శృతిమించి రాగాన పడ్డాయి.

మాజీ ప్రధాని ప్రకాశంపంతులుగారు తిరుగుబాటు జెండా ఎత్తారు. తమకు హైకమాండు అన్యాయం చేసిందనీ, ఆంధ్ర శాసనసభ్యులు ద్రోహంచేశారనీ, దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రజలలో ముఖ్యంగా అన్నివర్గాలలో జాతీయ దురహంకారాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించుతున్నారు. మళ్ళీ 48 లోనే ఎన్నికలు వస్తున్నాయి. ప్రజల దగ్గరకు వచ్చినప్పుడు బుద్ధిచెప్పండి అంటూ ప్రత్యర్థులను సవాలుచేస్తున్నారు.

గవర్నరుకు ప్రార్థనలు

ప్రకాశంగారి అనుచరులు అంతకంటే ఘనులు. గుంటూరు, ఏలూరు వగైరా పట్టణాలలో సభలుచేసి కొత్తమంత్రివర్గంమీద తమకు విశ్వాసంలేదని ప్రకటించారు. ఇంతటితో ఆగలేదు. 93 వ సెక్షన్ అమలుజరిపి శాసనసభలు రద్దుచేయమని గవర్నరుకు తంతిగ్రామూ లిచ్చారు. మళ్ళీఎన్నికలు జరుపమని గవర్నరును ప్రార్థించారు.

ఎంత సిగ్గుచేటో చూడండి! వీరికి గవర్నరు బంధువయ్యారు. ప్రకాశంగారి ప్రధానిత్వం అంగీకరించని కాంగ్రెసువారు శత్రువులయ్యారు. కాంగ్రెసు మంత్రివర్గం పోయి, 93 వ సెక్షన్ గవర్నరు పరిపాలన మళ్ళీవస్తే బాగుండునని హీనస్థితికి వీరు దిగజారారు.

ఈ రెండుగ్రూపులవారూ కలిసి ఏనాటి క్రితం కమ్యూనిస్టులసభలను అల్లరిచేయించేవారు. ఇప్పుడో! ఒకరిసభలను మరొకరు అల్లరి చేయించుకొంటున్నారు. కాకినాడలో ప్రకాశంముఠావారు ప్లాటుఫారంమీద తమ వ్యతిరేకి వక్కంటాజా వున్నాడని వైప్రకాశ్ సభను అల్లరిచేశారు. బెజవాడలో ప్రకాశంగారిసభను కాకినాడకు ప్రతీకారంగా పట్టాభి ముఠా అల్లరి చేసింది.

పోలీసు మద్దతు

కాకినాడలో పోలీసు అధికారులు పక్కం రాజాగారిని కాపాడారని వార్త. బెజవాడలో పోలీసు అధికారులు అల్లరిచేసిన పట్టాభి ముఠావారిపై లాఠీచార్జీచేసి ప్రకాశంగారి సభను కాపాడారు.

అంటే రెండు ముఠాలు ఒకరొకరి సభలను అల్లరిచేసికుంటున్నారు. పోలీసుల సాయం అపేక్షించుతున్నారు. వారికి లోబడి వుంటున్నారు.

పరిస్థితులు ఎంతదూరం పోతున్నాయో తెలిసికోడానికి కొన్ని ఉదాహరణలు:— (1) ఏలూరులో ప్రకాశంగారిముఠా గోపిరాజుగారి యింటిపైకి వెళ్ళి బూతులతిట్టి దౌర్జన్యం చేశారట. అయన పోలీసులకు రిపోర్టుచేసి కేసు పెట్టించారు; (2) ఇలాగే మాగంటి బాపినీడుగారిపై దౌర్జన్యంచేశారట. (3) కళా వెంకటరావుగారి కార్లో కాకులో వెళ్ళుతూంటే గోదావరి స్టేషనువద్ద ప్రకాశంముఠావారు గద్దలు చేయించారట.

ప్లేటు మార్పిడి

ఈ అంతర్యుద్ధంలో రంగాగ్రూపు కొంత కాలం ప్రకాశం ముఠాలో చేరింది. వైప్రకాశ్ కు వ్యతిరేకప్రచారం చేసింది. కాని క్రమంగా రంగాగారు ప్లేటు మార్చుతూన్నట్లు కన్పిస్తున్నది. "ప్రకాశాన్ని త్రోసివేయడం ప్రజాస్వామ్య సూత్రాలను అనుసరించే జరిగింది" అని రహంపూర్ ఉపన్యాసంలో చెప్పారు.

వైప్రకాశ్ తన ఉపన్యాసాలలో ఆర్థిక విషయాల పరోక్షంగా పనికిరాదు. వీరు సుదూరంలో మాట్లాడుతూ "గుడ్డిగా కమ్యూనిస్టుల ప్రకాశంమంత్రివర్గ పతనానికి కారకులయ్యా"రన్నారు. మద్రాసు మంత్రివర్గంలో మార్పులకు ఘోషలిస్టుపార్టీకి ఎట్టి సంబంధం లేదని చేతులు కడుక్కున్నారు.

అటు రంగా దృష్టధంలోనూ, ఇటు జయ ప్రకాశ దోరణిలోనూ ప్లేటుమార్పిడి కన్పించుతూంది. ఏ రూపం దాలుస్తాయో చూడవలసింది.

కాంగ్రెసువాదుల బాధ్యత

పైన కాంగ్రెసునాయకులలో అంతర్యుద్ధం ఎంతదూరంపోయిందో క్లుప్తంగా తెలియజేశాము. ఇంకా లంచాలు, దొంగవ్యాపారం ఆరోపణలు అనేకం వింటున్నాము. పరులసభలు అల్లరి చేసికోడం, పోలీసు మద్దతు తెచ్చుకోడం కాంగ్రెసు ప్రతిష్ఠకు ఎంతచేటో కాంగ్రెసు సోదరులకు సూచించడమే మా ఆశయం. అందుచేత ప్రచారంలో వున్న కల్మలాన్నింటినీ మేమిచట ఉదహరించదలచలేదు.

కాంగ్రెసువాదులు ఆత్మహత్యాకరమైన యీ అంతర్యుద్ధానికి కారణం ఏమిటో గమనించాలని కోరుతాము. బ్రిటీషు సామ్రాజ్యవాదులతో రాజీచేసుకునిగి కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్యోద్యమ క్షేమాన్ని ఆలోచించడం మానివేశారు. మంత్రి పదవుల కొరకు, కాంగ్రెసు కమిటీలలో పెత్తనం కొరకు కీచులాడుతున్నారు. ఈ రాజీదోరణి, కాంగ్రెసులో అంతఃకలహాలను అరికట్టాలిసిన బాధ్యత కాంగ్రెస్‌వాదులపైవుంది.

ఆంధ్రదేశంలో కరువు వ్యాపించే ప్రమాదం కన్పించుతోంది. కొన్నిప్రాంతాలలో ప్రజలకు తిండిగింజలు దొరకడంలేదు దొంగవ్యాపారం హెచ్చుతోంది. ప్రజలకు బట్టలు, తదితర జీవితావసరాలు దొరకుట లేదు. రైతులపై జమీందారుల దుండగాలు హెచ్చుతున్నాయి. ఉద్యోగుల లంచాలతో, పోలీసుల దౌర్జన్యంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వీటిని అరికట్టవలసిన బాధ్యత దేశభక్తులందరిపైవుంది.

అంతఃకలహాలు మాని, ప్రజాసేవకు పూనుకుందాము రమ్మని కాంగ్రెసువాదులను కమ్యూనిస్టులం అహ్వానించుతున్నాము. రైతులపైన, కార్మికులపైన జరిగే పోలీసు దౌర్జన్యాలను అరికట్టేందుకు మంత్రివర్గంపై ఒత్తిడి తెమ్మని కాంగ్రెసు సోదరులను కోరుతున్నాము. కనీస హక్కులకొరకు జరుగుతూన్న ప్రజా పోరాటాలను బలపరుస్తూ అంతిమ స్వాతంత్ర్య పోరాటానికి సన్నాహాలు చేదాము రమ్మని దేశభక్తులందరినీ ఆహ్వానించుతున్నాము.

తూ॥ గో॥ జిల్లాలో నూలు పంపకంలో అరాచకం

రాజమండ్రి, ఏప్రిల్ 15

తూర్పుగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ కార్యదర్శి పడాల రామారావుగారిలా ప్రకటిస్తున్నారు:

మా జిల్లాలో, నూలుపంపకంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. స్కీము పుట్టిననాటినుండీ, డీలర్లు అనేక అక్రమాలు చేశారు. ముఖ్యంగా, విమ్నతాతులు పడే బాధలు వర్ణనాతీతం. 45 జనవరిలో, లిస్టులు వ్రాసినప్పుడు, డీలర్లు యీ విమ్నతాతుల మగ్గాలు వ్రాయలేదు. లిస్టులలో మగ్గాలు ...

చేనేత వస్త్రాల ధర

స్థానికంగా ధరలకంట్రోల్ బోర్డులు

మద్రాసు, ఏప్రిల్ 17

చేనేతవస్త్రాల ధరలకంట్రోలు సందర్భంలో దర్యాప్తుచేయడానికి రాయాకా ధరల కంట్రోలు బోర్డులను, స్థానికధరల కంట్రోల్ బోర్డులను ఏర్పాటుచేయవలసిందిగా మద్రాస్ ప్రభుత్వం జిల్లాకలెక్టర్లకు సూచనలుపంపింది. ప్రతి 250 మగ్గాలకు ఒకటుచొప్పున, వస్త్రాలమీద ధరలు ముద్రించడానికి ఇన్‌స్పెక్టర్లను కూడ నియమించమని కోరింది.

ఈ చర్యలవల్ల దొంగమగ్గాలు అరికట్టబడతాయనీ, ధరలు కూడ మామూలుకంటె 25, 30 పాళ్లు తగ్గవచ్చుననీ భావింపబడుతున్నది. రంగు వస్త్రాలధరలో యింకా అధికంగా తగ్గవచ్చు. వెండిలోని దారలకు తరితాయి కనపడవచ్చు.

ప. గో. జిల్లా చేనేత సంఘ తీర్మానాలు

రాయలసీమలో ఆహార సంక్షోభం

ధాన్యమంతా దొంగమార్కెట్‌కు పోతోంది

అనంతపురం, ఏప్రియల్ 17

అనంతపురంజిల్లాలో గత నాలుగు సంవత్సరములలోను ఏదో ఒకపైపువ పంటలు పోవడం, కరువు రావడం మామూలయింది. ఈ ఏడు జిల్లా అంతటా మెట్టపంటలు నష్టమయినాయి. ఎక్కువగా వేసే జొన్నపంట అధికంగా నష్టమయింది. ఉక్కువట్నం, ధర్మవరం, శింగనమల, అనంతపురం చెరువుల క్రింద వరి అర్ధపంటపండింది. బావులలో యిప్పుడే నీరు తగ్గిపోయింది. ...

పోయే వర్లు, 1½ నెలకు సరిపోయే యితర ధాన్యాలు మాత్రం సేకరించ ... ఆయనతో దగ్గరలో వచ్చే ... నిర్బంధంగా సేకరించకపోతే కరువు ... చెప్పారు. యకరం 1కి 10 పల్లాలు పండేభూమినుండి 2 పల్లాలు, ... పండితే 3 పల్లాలు వసూలుచెయ్యాలన్నారు. జిల్లాలో ధనికరైతు, ఆహారకమిటీ సభ్యుడు అయిన తరిమెల సుబ్బారెడ్డిగారు యకరం 1కి ఒక పల్లా వసూలుచెయ్యాలన్నారు.

వైకాగనిలో 3 గ్గురకు దెబ్బలు

యజమానుల అజాగ్రత్తవల్ల

150 రూ. విలువగల కోడెదూడ తప్పిపోయినది

కోగంటి గోపాలకృష్ణయ్య

జమీందారీలలో పోలీస్ దౌష్ట్యాలు

గాజుల్లంక కాల్పులపై బహిరంగ విచారణ జరిపించాలని రాష్ట్ర రైతుసంఘం విజ్ఞప్తి

మద్రాస్, ఏప్రిల్ 16

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రతినిధులు శ్రీ వై. వి. కృష్ణారావు, రామినేని పిచ్చయ్య, కంఠంనేని వెంకటసుబ్బయ్యగార్లు రివిన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావుగారిని పోలీసు శాఖా మంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారిని కలుసుకొని గాజుల్లంకల్లో పోలీసులు జరిపిన దుండగాలను గురించి చెప్పి, వెంటనే అనధికార విచారణ జరిపి, దౌర్జన్యాలకు కారకులైన పోలీసు ఉద్యోగులపై చర్య తీసుకోవాలని కోరారు. లంక గ్రామాలలో రైతులపై 144 సెక్షన్ ఎత్తివేసి, రిజర్వుపు ... తీసివేయాలని కోరారు. కోడూరు ఫిర్కాలో రైతులపై దౌర్జన్యాలు చేసిన వుద్యోగులను ... విన్నవించారు. చల్లపల్లి ఎస్టేటు ... తిరువూరు తాలూకా ఎస్టేటు గ్రామాల ... ఉత్తరవిశాఖ మందసా ఎస్టేటులోనూ మరి ఇతర ప్రదేశాలలోనూ, పోలీసులు ఏ విధంగా జమీందారీ తొత్తులతోకలిసి న్యాయమైన తమ హక్కులకోసం పోరాడుతున్న రైతాంగంపై తీవ్రనిర్బంధ విధానాన్ని కొన ...

కాంగ్రెసు మంత్రులు అధికారంలో వుండగా గాజులలంక రైతులను ప్రభుత్వ పోలీసులు 10వ తేదీరాత్రి కాల్చిచంపారు.

గత 6 మాసాలనుండీ లంక భూమిపై గల తమ న్యాయమైన హక్కులను రక్షించుకొనేందుకై గాజుల్లంక రైతులు ఐక్యంగా పోరాటం సల్పుతున్నారు. ఈ పోరాటంలో ప్రజాప్రభుత్వం రైతులపక్షాన్ని విలబడుటకు బదులు జమీందారును బలపర్చింది. పోలీసు నిర్బంధాలుగాని జమీందారుగారి కుట్రలుగాని రైతులు సాగిస్తున్న ఐక్యపోరాన్ని నాశనం చేయలేకపోయాయి. ఏవిధంగానైన రైతులను నాశనం చేయాలనే ఉద్దేశంతో 10వ తేదీ రాత్రి తమ పొలాన్నుండి రెల్లుగడ్డిని తెచ్చుకుంటున్న రైతులను అరెస్టుచేసి బాయొనెట్ ఛార్జీచేసి, చివరకు కాల్పులు కాల్చి వల్లూరిని చంపి యింకా కొంతమందిని తీవ్రంగా గాయపర్చారు. లంకలన్నీ పోలీసు దళాలతో నింపివేస్తున్నారు

ఈచర్యలు కాంగ్రెసుపేరుకే కళంకంకనుక వెంటనే అనధికార విచారణజరిపి ఈదారుణ ...

"గాజుల్లంక పోరాటం" స్వాతంత్ర్య పోరాటం

విద్యార్థి యూనియన్ అధ్యక్షుని ప్రకటన

గాజులలంక హత్యలకు కారకులను శిక్షించాలి

కమ్యూనిస్టులవిజయం

పంచాయితీకోర్టు ఎన్నికల్లో

ఏలూరు, ఏప్రిల్ 19

దొంగవ్యాపారులకు హంతకులకు స్వేచ్ఛ

ప్రజాసేవకుడు నిర్బంధం

ఏలూరు, మార్చి 16

ప్రజా ప్రతినిధులు ప్రజలను మరువరాదు

గోవాడ నిరీక్షణరావుగారి ప్రకటన

రైతుహంతకులకై బలియైన ధీరులకు మా జోహార్లు

యువకనాయకుని ప్రకటన

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం. చందా	0—0—0
వారపత్రిక	0—3—0

ఊటుకూరులో పోలీసుల బీభత్స చర్యలు

33 గురు గ్రామస్థుల అరెస్టు

పోదాలు, బండబూతులు, లాఠీదెబ్బలు

తిరువూరు, ఏప్రిల్ 17

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ ప్రతినిధులసభ

తప్పక హాజరుకావాలని రాష్ట్ర కౌన్సిల్ ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 19

బందరు మున్సిపల్ కార్మికుల విజయం

బందరు, ఏప్రిల్ 18

వలస దేశాల స్వాతంత్ర్యం కొరకు మీరూ-మేమూ కలసి కృషిచేద్దాం

ఇండొనీషియా ప్రజలకు కామ్రేడ్ జోషి సందేశం

బొంబాయి, ఏప్రిల్ 17

అఖిలాసియా మహాసభకు ఇండొనీషియా ప్రతినిధిగా ఇండొనీషియా కమ్యూనిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ దారుస్మాన్ తన దేశ ప్రజలకు సందేశమివ్వమని కోరగా భారత కమ్యూనిస్టుపార్టీ తరఫున కామ్రేడ్ పి. సి. జోషీ యీ విధంగా సందేశమిచ్చారు:

"మన రెండు దేశాలకు వైజ్ఞానికంగానూ మరి యితర విధంగా పూర్వకాలంనుండీ ఎన్నో సన్నిహిత సంబంధాలున్నాయి. అందు వలన భారత ప్రజలకు తమ ఇండొనీషియా సోదర దేశీయులపై ఎల్లప్పుడూ స్నేహభావం వుంది. మీవారి స్వతంత్రయోధులు 1926లో పోరాటం ప్రారంభించినప్పుడు భారత స్వాతంత్ర్య ప్రియులందరి హృదయాలు మీపైనే వున్నాయి. అప్పుడు మన ఉద్యమాలు రెండూ ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక లీగు వేదికపై కలిశాయి.

"జపాను సామ్రాజ్యం ఓడిపోయిన తరువాత మీ మాతృభూమిని డచ్చి సామ్రాజ్యవాదులు కాని మరియేయితర సామ్రాజ్యవాదులు కాని తిరిగి ఆక్రమించుకోకుండా పోయుధులై మీరంత ఒక్కుమ్మడిగా లేచి నప్పుడు మా భారతీయులం మీజయాన్ని అభిలషించాం. మీరు ప్రజాప్రభుత్వాన్ని స్థాపించుకొన్న తరువాత భారత జాతీయ రంగంలో వున్న ప్రతివారి సానుభూతిని పొందారు. మీ అంతిమ విజయానికి మీకు మరింత బలం చేకూరాలని భారతీయులంతా కోరుతున్నారు.

"ఇక రానున్నరోజులలో మీరు స్థాపించుకొన్న ప్రజారాజ్యాన్ని ధ్వంసం చేయడానికి శత్రువులు లోపలనుండీ బయటనుండీ ఎత్తుగడలు ఎత్తుతూ వేస్తారు. ప్రజారాజ్యాన్ని సాధించుకోవడానికి ఎంత ఐక్యతతో ఎంత పట్టుదలతో పోరాడారో, అంత ఐక్యతతో-అంతపట్టుదలతో విచ్ఛిన్నకుల ఎదుర్కొని మీ రాజ్యాన్ని సంరక్షించుకొంటారనే విశ్వాసం మాకుంది.

"వచ్చేరోజులు మాకూ మీకూ గడ్డుదినాలు. ముందు ముందు ఆశియాఖండ వలసదేశాల స్వాతంత్ర్యంకొరకు, ప్రపంచ శాంతికొరకు మీరూ-మేమూ, మరింత సన్నిహితంగా సహకరించి కృషిచేయాలని కోరుతున్నాం. అన్ని పరిస్థితులలోనూ మీకు భారత కమ్యూనిస్టులం చేదోడువాదోడుగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. అది మా పవిత్ర ధర్మంగా ఎంచుకుంటాం. అందుకొరకు మా శక్తినంతా ఉపయోగిస్తాం.

సోవియటుతో సఖ్యత ప్రపంచశాంతికవసరం

స్వీడన్‌లో వాలెస్ ప్రసంగం

స్టాక్‌హోం, ఏప్రిల్ 18

హెన్రీవాలెస్, బ్రిటన్‌లో సంచారం ముగించుకొని, స్వీడన్ వచ్చాడు. రాజధాని స్టాక్‌హోం నగరంలో ఉపన్యాస ప్రముఖ విజ్ఞాన వేత్తలు వాలెస్ గౌరవార్థం ఒక విందు జరిపారు. ప్రొఫెసర్లు, శాస్త్రజ్ఞులు, పత్రికా రచయితలు మొత్తం మూడువందలమంది పాల్గొన్నారు.

అమెరికా ప్రభుత్వ విధానాన్ని తాను ఇతర దేశాల్లో ఖండించడం ద్రోహం అని అమెరికా పత్రికలూ, కొంతమంది శాసన సభ్యులూ చేసిన విమర్శలను వాలెస్ పేర్కొన్నాడు. ప్రపంచంలో అన్ని దేశాల మధ్య పరస్పర సద్భావం పెంపొందడం అత్యవసరమని మిత్రరాజ్య ప్రజాశక్తి స్పష్టం చేస్తుందని వాలెస్ అన్నాడు.

"ఈ ఆశయాన్ననుసరించే నేనీ సంచారం సాగిస్తున్నాను.

"స్వదేశపు విదేశాంగ విధానంలో నేనేమీ జోక్యం పెట్టుకోను. అలా చేయడం అమెరికా మూల సిద్ధాంతాలకే విరుద్ధం. కాని, మనం మిత్రరాజ్య ప్రజాశక్తికి ఐదురమైన ప్రపంచపోరులంటూ కూడా. వామనములోని భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోడానికి నాకు హక్కువుంది.

"నేను కమ్యూనిస్టును కాను. నేను అమెరికా పెట్టుబడిదారును. బ్రిటిష్ పార్లమెంటు సభ్యులతో చెప్పినట్లు, నేను అభివృద్ధికోరే లోకిని. సోవియటుతో సఖ్యత,సత్సంబంధాలు కలిగి ఉండడం ప్రపంచ శ్రేయస్సుకు అత్యవసరమని దృఢంగా నమ్ముతున్నాను.

"సోవియటు దురాక్రమణకు పూనుకుంటుందనే భయం మీదేశానికిలేదని నమ్ముతున్నాను. శతాబ్దాలుగ మీదేశం తటస్థ విధానాన్నే అనుసరిస్తూవచ్చింది. ఇక ఆ విధానాన్ని విసర్జించాలని నేను కోరుతున్నాను సుస్థిర శాంతికోసం మీరుపోరాటం ప్రారంభించాలి." అని వాలెస్ అన్నాడు.

మంగళవారం నాడు వాలెస్, పారిస్ నగరానికి వెళ్ళి ఉపన్యసిస్తాడు.

(1 వ పేజీ తరువాయి)

ప్రతినిధి తెచ్చినసవరణను నెహ్రూ అంగీకరించాడు.

రిపబ్లిక్ తీర్మానానికి ఆమోదం

రాజ్యాంగ నిర్మాణసభలో నెహ్రూ తెచ్చిన రిపబ్లిక్ తీర్మానాన్ని పూర్తిగా ఆమోదించారు. సంస్థానాలలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వాలు స్వతంత్ర భారత యూనియన్‌లో విడదీయరాదనిభాగాలుగా, ఉండాలని విషయనిర్ణయ సభవారు మరొక తీర్మానంచేశారు. భారతదేశంలో ప్రజలనుండీ సర్వాధికారాలు సంక్రమించే స్వతంత్ర రిపబ్లిక్కును స్థాపించాలన్న ఆశయాన్ని ఆమోదిస్తున్నామని ఆ తీర్మానంలో ఉంది.

బ్రిటిష్ రాజకీయశాఖపై నిరసన

రాజకీయశాఖ గూర్చి విషయనిర్ణయసభ మరొక తీర్మానం చేసింది. అందులో ఇలా ఉంది:

"బ్రిటిష్ రాజ్యాంగశాఖ ఇప్పుడున్న బాధ్యతారహిత పద్ధతిలో ప్రవర్తించడం సంస్థానప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరమైనది. ఈ శాఖ ప్రజలకు తెలియకుండా రహస్యంగా పనిచేయడం మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. అదీగాక సంస్థానాలను భారతదేశంలో ప్రత్యేక స్వతంత్రప్రాంతాలుగా ఏర్పరచాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా చేస్తేదేశాన్ని విచ్ఛిన్నం చేయడమే అవుతుంది.

"అలాంటి దేశ విరుద్ధ కార్యక్రమాన్ని ప్రతిఘటిస్తాము

సర్వస్వాతంత్ర్యాధికారాలు ప్రజలవే

"సార్వభౌమాధికారాలు అంతమవుతున్నందుకు సంతోషిస్తున్నాము. తర్వాత సర్వస్వాతంత్ర్యాధికారాలు ప్రజలకే సంక్రమించాలి. సంస్థాన ప్రజలు బ్రిటన్‌నుండీ కాక-ఏకొన్నిజోట్లకోతప్ప మిగత సంస్థానాలన్నిటా ఉండే నిరంకుశ ప్రభువులనుండీ కూడ స్వతంత్ర్యాన్ని పొందాలి.

"కొన్నిసంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వమే తమ ఆశయమని ప్రకటించి అందుకు తగినచర్యలు తీసుకుంటున్నందుకు అభినందిస్తున్నాము. వెంటనే ఇలాగే మిగతా సంస్థానాధిపతులుకూడ బాధ్యతాయుత ప్రభుత్వమే తమ ఆశయమని ప్రకటించాలి. రాజ్యాంగ సభలను ఏర్పరచాలి. ఈలోగా పరివర్తన దశలో తాత్కాలిక ప్రభుత్వాలను సంస్థానాలలో ఏర్పాటు"

మధ్యాహ్నం జరిగిన మహాసభ సమావేశంలో విషయనిర్ణయ సభవారు రాజ్యాంగ సభ ప్రతినిధుల ఎన్నికవిషయమై చేసిన తీర్మానం అంగీకరింపబడింది. మిగతాతీర్మానాలింకా మహాసభలో చర్చించలేదు.

యువజన సంఘంపై గ్రీకు ప్రభుత్వ నిషేధం

బొంబాయి, ఏప్రిల్ 19

అఖిలభారత విద్యార్థి సంఘ కార్యదర్శి అన్నదాభట్టాచార్య ఇలా వ్రాస్తున్నారు:

"అయిదులక్షల సభ్యత్వంగల గ్రీకు ఫాసిస్టు వ్యతిరేక యువజనసంఘాన్ని గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వం నిషేధించింది. దీనిని గురించి దిగువ వివరాలు గ్రీసునుంచి ఇప్పుడే చేరాయి.

"ఈ యువజనసంఘ నాయకులపై దొంగ కేసు ఒకటి దనాయించిన తరువాత యీ మూలుకచర్య తీసుకోబడింది. బ్రిటిష్ పార్లమెంటు లేబరుసభ్యుడూ, ప్రపంచ యువజన ఫెడరేషన్ సభ్యుడూ అయిన థామస్ ఈ విచారణను స్వయంగా చూచాడు. దానిని గురించి అతనిలా అన్నారు — "ప్రజాతంత్ర యువజనోద్యమంపై దెబ్బ తీయాలన్న ఉద్దేశంతో తీసుకోబడిన పచ్చి ఫాసిస్టు చర్య ఇది అని అనడానికి ఎలాంటి సందేహమూ లేదు."

"ఈ యువజన సంఘాన్ని నిషేధించి, ప్రభుత్వ మద్దతుతో ఫాసిస్టు యువజన సంఘాన్ని స్థాపించడానికి కుట్ర జరుగుతూంది. పోలీసులు యువజనసంఘ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. కనబడిన యువజన నాయకుల నందరినీ అరెస్టుచేసి, దారుణంగా హింసిస్తున్నారు. చిత్రవధలు కూడా జరుగుతున్నాయని ప్రపంచయువజన కార్యాలయానికి వార్తలు వస్తున్నాయి.

"ప్రపంచ యువజన సమాఖ్యసభ్యులైన సంఘాలన్నీ ఈ ఫాసిస్టుదాడిని ఖండించాలని సమాఖ్య కార్యవర్గం కోరుతోంది."

ఆస్ట్రియాను బలపరచి మిత్రరాజ్యాలపై దెబ్బతీయుటకు

బ్రిటన్ అమెరికాల పన్నాగం

మాస్కో, ఏప్రిల్ 19

బ్రిటన్-అమెరికాలు ఆస్ట్రియాను తమ ఒక్కరి అవసరాలకోసమే ఉపయోగించుకో జూస్తున్నాయి. ఈదృష్టితోనే ఆస్ట్రియానుండి నష్టపరిహారాలెవ్వరూ కోరకూడదని పట్టుబట్టుతున్నారు. ఆ విధంగా ఆస్ట్రియా సంరక్షకులుగా ఆస్ట్రియా ప్రజల్లో చెలామణీ అవాలని చూస్తున్నారు:

విదేశాంగ మంత్రులసభలో యుగోస్లావియా ప్రతినిధి మొన్నమాట్లాడుతూ ఆస్ట్రియా వల్ల తనదేశానికి కలిగిన నష్టానికి ఇచ్చుకోదలచిన పరిహారాన్ని పేర్కొన్నారు.

ఈవేళ సాయంత్రం బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ మాట్లాడుతూ, ఆస్ట్రియానుండి నష్టపరిహారాలు కోరకూడదని పోట్సుడాం సహావేశంలో బ్రిటన్, అమెరికా, సోవియటు ప్రభుత్వాలు అంగీకరించాయి అని అన్నాడు.

సోవియటుమంత్రి మొలటావ్ దీనికి వెంటనే జవాబుచెప్పాడు. "అగ్రరాజ్యాలు మూడూ ఆస్ట్రియానుండి నష్టపరిహారాన్ని కోరకూడదనుకున్నాయి. దానిఅర్థం, యుగోస్లావియాలాంటి చిన్నరాజ్యాలుకూడ నష్టపరిహారాన్ని కోరకూడదనికాదు. చిన్నరాజ్యాలు కూడా కోరకూడదని శాసించడానికి మనకేమాత్రం అధికారంలేదు.

ఆస్ట్రియా ఆర్థిక క్షేమం కోరుతు ప్రయత్నిస్తున్నామంటూ, మిత్రరాజ్యాలపట్ల తన బాధ్యతలను నిర్లక్ష్యంచేసేలా ఆ దేశాన్ని పురిగొల్పడం మంచిదికాదు" అని మొలటావ్ అన్నాడు. అమెరికా మంత్రి మార్షల్ బ్రిటిష్ వాదననే బలపరిచాడు.

యుగోస్లావియా ఆస్ట్రియావల్ల బాధపడిందనితాము గుర్తిస్తున్నానని ఫ్రెంచిమంత్రి బిదాల్ అన్నాడు.

మిత్రరాజ్యాలలోని ఆస్ట్రియా ఆస్తిని, ఆ ఆస్తిని అమ్మినట్లయితే ఆ విధంగా వచ్చే డబ్బుమా ఆస్ట్రియాకు ఇచ్చివేయాలి అని షరతుమ తొలగించాలని బిదాల్ సూచించాడు.

యుగోస్లావియాలో వున్న ఆస్ట్రియా ఆస్తి రూపంగా యుగోస్లావియాకు కొంత నష్టపరిహారం లభించే అవకాశం ఆ విధంగా కలుగుతుందన్నాడు. ఫ్రాన్సులోని ఆస్ట్రియా ఆస్తినిమాత్రం ఆస్ట్రియాకే తిరిగి ఇచ్చేస్తామన్నాడు.

ఈ సూచనను పరిశీలించవలసిందిగా ఉపమంత్రుల సమావేశాన్ని కోరారు.

సరిహద్దు సమస్య

కారింతియా రాష్ట్రంలో స్లావ్ జాతివారు నివసించే ప్రాంతాన్ని తమకు ఇవ్వవలసిందని కూడా యుగోస్లావియా కోరింది. మొలటావ్ ఈ కోరికను బలపరిచాడు.

జర్మనీ ఆక్రమణకు పూర్వం ఉండిన ఆస్ట్రియా సరిహద్దులనే కాయపరచాలని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు మంత్రులు వాదించారు. ఆ సరిహద్దులు 1920లో జూటకవు ప్లెబిసైటుద్వారా నిర్ణయింపబడినవి కాబట్టి, అవి న్యాయమైనవని గుర్తించడానికి వీల్లేదు అని మొలటావ్ జవాబు చెప్పారు.

బిదాల్ ఒక సూచన చేశాడు. సరిహద్దు ప్రాంతంలో ద్రావా నదిని రెండు దేశాలూ ఉపయోగించుకుంటున్నాయి. వెయ్యిక్కి ఒక ఒడంబడిక వుంది. ఆ ఒడంబడికను తిరిగి అమల్లో జరపడంవల్ల యుగోస్లావియా కోరిక కొంతవరకు నెరవేరుతుందన్నాడు. దీనిని గురించి ఆలోచించవలసిందిగా ఉపమంత్రులను కోరారు. ఉపమంత్రులు సోమవారంనాడు తమ నివేదికను ఇవ్వాలని ఆదేశించారు.

నైజాం సంస్థానం పోతేగాని ఆంధ్ర రాష్ట్రానికి సంపూర్ణత ఏర్పడదు

అసెంబ్లీలో కామ్రేడ్ వెంకటేశ్వర్లు ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 19

మద్రాసు రాష్ట్రాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా భాగించాలని అసెంబ్లీలో డాక్టరు సుబ్బరాయన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని రెవిన్యూ మంత్రి కళా వెంకటరావుగారు బలపరచుతూ ఈ విభజనను అందరూ ఆమోదించినదే అని చెప్పుతూ, రాజ్యాంగ నిర్ణయసభలో ఉన్న సభ్యులు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషిచేయవలసిందిగా కోరారు.

రాష్ట్రంలేక కన్నడుల ఇడుములు

మాజీ రెవిన్యూమంత్రి శరంతుగారు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రత్యేక కర్ణాటక రాష్ట్రంలేక పోవుటవలన ప్రస్తుతం కన్నడులు ఎన్ని కష్టనష్టాలకు గురిఅవుతున్నారో తెలియజేసి ఢిల్లీలోఉన్న పెద్దమనుష్యులు యీ విషయంలో అంతగా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

మంత్రి : మాధవమేనన్ మాట్లాడుతూ ప్రత్యేక కేరళరాష్ట్రం ఏర్పడడం చాలఅవసరమని చెప్పారు. తిరువాన్‌కూరు కొచ్చిన్‌లు ఇప్పుడు చేరడానికి వీలులేకపోయినా వేరే కేరళరాష్ట్రం వెంటనే ఏర్పడితేనే కేరళ ప్రజలు నిరసనపడలతో ఉలతాగుతారని చెప్పారు.

పిల్లలమర్రి ప్రసంగం

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఒకేభాష, సంస్కృతి, నైసర్గిక సరిహద్దులుగల భూభాగాలను ప్రత్యేక రాష్ట్రాలుగా విభాగించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్య పట్టణాలను ఆయా ప్రదేశాల ప్రజల నిర్ణయానికే వదలిపెట్టాలని చెప్పుతూ ఆంధ్ర దేశానికి ముఖ్యపట్టణంగా సికిందరాబాదును సూచించారు.

ఇంకా మాట్లాడుతూ యిలా అన్నారు. "ఈ తీర్మానంలో భాషా ప్రయుక్తరాష్ట్రమనగా ఏమిటో ఖచ్చితంగా తెలియజేయలేదు. రాష్ట్రాల విభజనకు పెద్దఆటంకములుగాఉన్న సంస్థానముల గురించి ఎత్తనేలేదు. మలయాళీలు కోరుతున్న ఐక్యకేరళంలో తిరువాన్‌కూరు, కొచ్చిన్ సంస్థానములు, మలబారు కలసిఉన్నాయి. అందువలన స్వదేశ సంస్థానాలపట్ల కాంగ్రెసు వైఖరి ఎలా ఉంటుందో ముందుగా తెలియపరచాలి. స్వదేశ సంస్థానాలను నిర్మూలించుటకు కాంగ్రెసు అంగీకరిస్తుందా? హైదరాబాదు సంస్థానాన్ని నిర్మూలించితేగాని ఆంధ్రరాష్ట్రానికి సంపూర్ణత సిద్ధించదు.

సంస్థానములను గురించి శాసన సభలో చర్చించరాదని లీగు నాయకుడు ఇస్మాయిల్‌గారు అడ్డుకొన్నారు.

సభ్యులు స్వదేశ సంస్థానాల చర్యలను గురించి చర్చించరాదని స్పీకరు రూలింగు యిచ్చారు.

ఈ తీర్మానంపై చర్చయింకా ముగియలేదు.

గాజులలంక కాల్పులు

(మొదటిపేజీ తరువాయి)

దారుణము. ఈపాటి కాల్పులవలన మరణించిన వారిలో యిరువురి కుటుంబముల దీనావస్థ వర్ణింపవీలు తరుగుకొనిపోగలదు. చనిపోయిన ఆ యిద్దరే ఆ కుటుంబములకు రక్షకులు, పోషకులు నగుటచే వారు ఆహార రహితులై అలోలక్ష్మణా అంటూ కృష్ణ పొడ్డున అలమటించుచున్నారు. వీరికి దిక్కెవరో బోధపడుటలేదు. దీనికిబాధ్యులు విధిగా వారికి నష్టపరిహారము చెల్లించవలసి యున్నది.

రైతులను కమ్యూనిస్టులని నిర్బంధిస్తున్నారు

"యీ యిస్టేటులోని రైతులకు మరియొక అన్యాయంజరుగుచున్నది. "కుక్కను చంపదలచి పిచ్చిదని పేరుబెట్టి బహిరంగంగా చంపు" అని యింగ్లీషులో ఒక సామెతవున్నది. అలాగే తమ హక్కులకు పోరాడే రైతులను కమ్యూనిస్టులని పేరుబెట్టి వారిని చిక్కులలో పెట్టించుటకు ఉద్యోగులను తమ కనుకూలంగా చేసుకొనుటకు ప్రస్తుతము యిస్టేటు వారియొక్కయు, వారి సచివులయొక్కయు తంత్రాంగమై యున్నది. యిస్టేటువారికి అనుకూలురు కారను కారణమున నేను చిరకాలమునుండి బాగుగా యెరిగియున్న కాంగ్రెసువాదులను సహితము క్రొమ్మెట్టులు వారంచే కమ్యూనిస్టులని ముద్రవేయబడి పోలీసు వుద్యోగులంచే అనేక చిక్కులకు పాల్పడు చేయుచుండుట నేను చూచుచున్నానని తెలుపుట సిగ్గుపడుచున్నాను. వుద్యోగులముందు యిస్టేటువారి మాటలు మంత్రవాక్కులవలెనూ ప్రజాసేవకుల విజ్ఞప్తులు పలకూస్యములుగ చున్నవి. యిట్లా యిస్టేటులో ప్రజాకంటకులచే ప్రజాభక్షణ పట్టముగా పరిపాలించుటలో అర్థమేమో నాకు బోధపడుటలేదు.

రైతులశాంతికి అభివందనం

"దురదృష్టవశాత్తు గాజుల్లంకలో మరణించినవారికంటే బ్రతికియున్నవారి దుస్థితి దుర్భరముగావున్నది. కనబడినవారిని పోలీసువారు అరెస్టుచేయుచుండుటచే యిల్లవాకిల్లవదలి పట్టుకోకరు, చెట్టుకొకరుపోయి పేకంగిలో అనేకయిబ్బందులకు లోనగుచున్నారు. యిండ్లవద్ద స్త్రీలు తమ బిడ్డలతో అరచేత ప్రాణాలు పెట్టుకొని కాలమును వెళ్ళబుచ్చుచున్నారు. ప్రభుత్వమువారు,జిల్లాఅధికారులు దీనివిగమనించి లంకలలో శాంతిపరిస్థితులు కల్పించవలసిందిగా కోరుచున్నాను. యింత అధికమైన హాస్తిని, దెబ్బకు గురుచున్నా యితరుల ప్రాణములకు హానిచేయకుండా నోర్పుతో కష్టముల నెదుర్కొనుచున్న లంక రైతుసోదరులను ప్రశంసించుచున్నాను. యికముందుకూడ ద్వేషమునకు తావీయక రామన్న మహదినమునకైఓర్పు శాంతముతో లంకరైతులు వ్యవహరించగలరని నమ్ముచున్నాను"

Edited, Printed & Published by Karragadda Rajagopala Rao at the Prajasakti Press, Mochalrajapuram, Bezwoda.

END OF ISSUE